# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 97   గుంటూరు, బుధవారం 17-12-2025   పేజిలు : 4   వెల. 2 /-











## సత్తెనపల్లి పట్టణం 11వ వార్డు నందు ముఖ్య నాయకులతో మరియు సచివాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

**సత్తెనపల్లి నియోజకవర్గం** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నర కాలంలోనే రెండుకోట్ల యనభై ఆరు లక్షల రూపాయలతో వార్డులో అభివృద్ధి పనులు చేసాము

వార్డు లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న శాసన సభ్యులు కన్నా గారు .

కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి వివరించాలని తెలియజేశారు

ప్రతి వార్డు ను అభివృద్ధి పథంలో ముందు ఉంచేలా పని చేయాలని సూచించిన కన్నా గారు .ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను మంజూరు చేసే విషయంలో పారదర్శకతతో అధికారులు పని చేయాలన్న శాసన సభ్యులు కన్నా గారు .

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందుముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు.

**సత్తెనపల్లి నియోజకవర్గం** ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారు

స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలి

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చదువు విజ్ఞానం కోసం క్రీడా స్ఫూర్తి విజ్ఞత కోసం

### మాగులూరి భానుప్రకాష్ USA



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సువిశాల దేశం..యువశక్తికి తిరుగులేని దేశం.యువతే మన దేశానికి బలం, బలగం. యువత మానవ వనరులు అత్యధికంగా గల దేశంలో సామాజిక స్పృహ, క్రీడా స్ఫూర్తి నేడు పాఠం, పాఠ్యాంశం కావాలి. ముఖ్యంగా గ్రామీణ పాఠశాలలు, ప్రాంతాల పరిధిలో ఆసక్తి, ఉత్సాహం ఉన్నా..అందుబాటులో సదుపాయాలూ, అవకాశాలు లేక ఎందరో క్రీడాకారులు.. కొందరికీ అన్నీ అందుబాటులో ఉన్నా పలు దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల మత్తులో మునుగుతూ యువశక్తి నిర్వీర్యం అవుతున్న సందర్భాలు.. యువతకు నేడు అవకాశం, ప్రోత్సాహం, దిశానిర్దేశం పలు దశల్లో అవసరం. మన చుట్టూ ఉన్న పర్యావరణం పట్ల భాద్యత, కుటుంబ ఆర్థిక పరిస్థితి,క్రమశిక్షణపై ఆలోచనతో పాటు జీవితంలో సమస్యలను గెలుస్తూ, కొన్ని సార్లు ఓటమి ఎదుర్కొని కూడా జీవిత పాఠాలు నేర్చుకునే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాల్సిన సమయం, అవసరం. చదువు మనకు విజ్ఞానం పంచుతుంది.. ఆటపాటలు లోకజ్ఞానం, సమాజంపై అవగాహనను అలవారుస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిద్దాం. నైపుణ్యం గల క్రీడాకారులకు అవకాశం కల్పిద్దాం. మన భాద్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ రేపటి యువతరానికి ఆదర్శంగా నిలుద్దాం. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని సమున్నతంగా చాటుకుందాం.

## పార్టీ పదవుల భర్తీ స్పీడప్..

### టీడీపీ జిల్లా అధ్యక్షులు దాదాపు ఖరారు..



పార్టీ పదవుల భర్తీని తెలుగుదేశం పార్టీ స్పీడప్ చేసింది. పార్టీ జిల్లా అధ్యక్షులను నియమించేందుకు టీడీపీ అధిష్టానం సిద్ధమైంది. ఇప్పటికే జాబితాను కూడా రెడీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను టీడీపీ అధిష్టానం దాదాపుగా ఖరారు చేసింది. చట్టసభలకు ఎన్నిక కాని వారు, నామినేటెడ్ పోస్టులు దక్కని వారితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను జిల్లా అధ్యక్షుల బాధ్యతలు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

తిరుపతి జిల్లాకు పనబాక లక్ష్మి, చిత్తూరు జిల్లాకు షణ్ముగం, అన్నమయ్య జిల్లాకు సుగవాసి ప్రసాద్, ప్రకాశం జిల్లాకు ఉగ్ర నరసింహారెడ్డి, అనంతపురం జిల్లాకు కాలవ శ్రీనివాసులు, శ్రీసత్యసాయి జిల్లాకు %మీా% రాజు, నంద్యాల జిల్లాకు ధర్మవరపు సుబ్బారెడ్డి, విజయనగరం జిల్లాకు కిమిడి నాగార్జున, ఏలూరు జిల్లాకు బడేటి చంటి, కాకినాడ జిల్లాకు జోత్యుల నవీన్, బాపట్ల జిల్లాకు సలగల రాజశేఖర్, పల్నాడు జిల్లాకు కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు జిల్లాకు పిల్లి మాణిక్యాలరావు, ఎన్టీఆర్ జిల్లాకు గద్దె అనురాధ, కృష్ణా జిల్లాకు వీరంకి గురుమూర్తి పేర్లు ఖరారు అయ్యాయి.

ఇక పశ్చిమగోదావరి జిల్లాకు రామరాజు, తూర్పుగోదావరి జిల్లాకు వెంకటరమణ చౌదరి, కోనసీమ జిల్లాకు గుత్తుల సాయి, విశాఖ జిల్లాకు చోడే పట్టాభిరామ్, అనకాపల్లి జిల్లాకు బత్తుల తాతబ్బాయ్, కర్నూలు జిల్లా వహీద్, నెల్లూరు జిల్లాకు బీదా రవిచంద్ర, కడప జిల్లాకు భూపేష్ రెడ్డిని ఎంపిక చేసినట్టుగా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ సమాచారాన్ని ఎమ్మెల్యేలు, జిల్లా నేతలకు ఇప్పటికే పార్టీ పంపించింది. ఒకటి, రెండు రోజుల్లో టీడీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించనుంది.

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి..

### పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



**హైదరాబాద్, డిసెంబర్ 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శీతాకాలం విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ రానున్నారు. రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో ఆమె చేరుకోనున్నారు. డిసెంబంర్ 17 నుంచి 22వ తేదీ వరకు అంటే.. మొత్తం ఐదు రోజుల పాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. డిసెంబర్ 19వ తేదీన రామోజీ ఫిలిం సిటీకి వెళ్లనున్నారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఈ ఫిలిం సిటీ వేదికగా జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు.డిసెంబర్ 20వ తేదీన గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో జరిగే సదస్సుకు ముర్ము హాజరవుతారు. హైదరాబాద్‌లో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే ప్రభుత్వం సమీక్ష నిర్వహించింది. సైబరాబాద్ పరిధిలో డ్రోన్ల ఎగురవేతపై పోలీసులు ఆంక్షలు విధించారు. అలాగే అల్వాల్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో 17నుంచి 22 వరకు డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్టుల ఎగురవేతపై నిషేధం విధించారు. భద్రతా చర్యల్లో భాగంగా బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.


## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, ప్రకాష్ గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు.


## కొత్తపల్లి పిహెచ్సి ఆకస్మిక తనిఖీ

**పలు రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్రావు**



**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** గోకవరం మండలం కొత్తపల్లి పి. హెచ్. సి ను జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వర్రావు ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఒక దినపత్రిక లో రాజమహేంద్రవరం ఎడిషన్లో ప్రచురితమైన న్యూస్ "సక్రముగా పనిచేయని విలేజ్ క్లినిక్ లు"అనే అంశముగురించి సంబంధిత కొత్తపల్లి -1, కొత్తపల్లి -2 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఎమ్.ఎల్. హెచ్. పి లను వివరాలు అడిగి తెలిసికొన్నారు.రికార్డ్ లను పరిశీలించారు. వెల్నెస్ సెంటర్లు పనివేళ్లలో తెరచి ఉంచాలని లేనిపక్షం లో ఇతర సిబ్బంది అందుబాటులో వుండాలని తెలిపారు. కొత్తపల్లి 1 సెంటర్ లో పనిచేయుచున్న ఎమ్.ఎల్. హెచ్. పి (శ్రావ్య ) ఇటీవల కాలంలో మరణించుటవలన ఆసెంటర్ కు ఇంచార్జ్ భాద్యతలను కొత్త పల్లి రెండవ ఏ.ఎన్.ఎమ్ కి అలాట్ చేసి యితర పనులకు వెళ్ళునపుడు అందుబాటులో వుండాలనివైద్యాధికారి డా. తిరన్ ఆదేశాలు జారీ చేశారు.వైద్యాధికారి డా. నిఖిత ఆయనతో పాటు క్లినిక్ లను సందర్శించి వివిధ రిపోర్ట్ లను గురించి పనితీరు గురించి ఆయనకు వివరించారు. సంబంధించిన వెల్నెస్ సెంటర్స్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవల%శీ%దించాలని హెచ్చరించారు. ఇటువంటి తప్పిదాలు పునావృతం కాకుండా చూసుకోవాలని వైద్యాధి కారి మరియు సిబ్బందికి ఆదేశాలు జా రీ చేశారు.

## శాస్త్రవేత్తకు సన్మానం



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** వేటపాలెం : మండలంలోని దేవాంగపురి పంచాయతీలో గల గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తో కలిసి అంతరిక్ష పరిశోధనలు చేసిన ఈపురుపాలెం వాస్తవ్యులు డాక్టర్ అందే మురళీ వరప్రసాద్ ను సత్కరించటం సముచితమని అన్నారు. ఆయన స్థాపించిన ట్రస్టు ద్వారా ఎంతో యువకులకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించారని వెల్లడించారు. 60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉగాది పురస్కార్ అవార్డు గ్రహీత వడలి రాధాకృష్ణ, సభ్యులు బండారు రాజేష్, గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, రోహిణి కుమార్,సుబ్రహ్మణ్యం పేదలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో సుందర నగరంగా మారనున్న పర్చూరు

**-నియోజకవర్గానికి వైద్య మౌలిక వసతుల బలోపేతం**
**-హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు ,హోమియోపతి భవనాలు మంజూరు**
**-భవనాల నిర్మాణం, అభివృద్ధికి రూ.3.82 కోట్ల నిధులు**
**-ప్రజారోగ్యమే తొలి ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఏలూరి**



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ,హోమియోపతి భవనాల నిర్మాణం, అభివృద్ధికి మొత్తం రూ.3.82 కోట్ల నిధులు మంజూరయ్యాయి.హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.36 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ఇడుపులపాడు, వంకాయలపాడు, గంగావరం, ఇంకొల్లు%-%2, ఇంకొల్లు%-%4, నూతలపాడు, పునూరు%-%1, పునూరు%-%2, యద్దనపూడి గ్రామాల్లో ఈ సెంటర్ల నిర్మాణం చేపట్టనున్నారు.అలాగే మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరయ్యాయి.వీటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందనున్నాయి. ఇక హోమియోపతి వైద్య సేవల విస్తరణలో భాగంగా ఉప్పుటూరు గ్రామంలో రూ.10 లక్షలతో, యద్దనపూడిలో రూ.23 లక్షలతో హోమియోపతి భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు.ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపడి రోగులకు నాణ్యమైన సేవలు అందనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి గ్రామంలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజారోగ్యమే మా తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు.

## దేశ రాజకీయాల్లో అజాత శత్రువు వాజపేయి



**బాపట్ల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** దేశ రాజకీయాల్లో మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి అజాత శత్రువు గుర్తింపు పొందారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కీర్తించారు. అటల్ సందేశ్ – మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం నాడు బాపట్ల చేరుకున్న సందర్భంగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొలుసు పార్థ సారధితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో కలిసి వాజపేయి కాంస్య విగ్రహాన్ని బాపట్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. లోక్ సభకు 9 సార్లు, రాజ్యసభకు రెండు సార్లు ఎన్నిక కావడమే కాకుండా, మూడుసార్లు దేశ ప్రధానిగా ప్రజలకు ఎనలేని సేవ చేసిన భరతమాత ముద్దు బిడ్డ వాజపేయి అని కొనియాడారు. ఒక్క ఓటుతో ప్రధాని పదవికి దూరమైనా., హుందాగా పదవి నుంచి తప్పుకుని వంద కోట్ల భారతీయుల మనసు గెలిచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దేశంలో జాతీయ, గ్రామ రహదారుల అభివృద్ధి వంటి మౌలిక వసతులు ఏర్పాటు ద్వారానే దేశ సత్వర సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని నమ్మి స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించారని ఆయన వెల్లడించారు.

కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు రహదారులను నిర్మించిన మాజీ ప్రధాని వాజపేయి.. స్వాతంత్ర్యం తరువాత నవ, యువ భారత్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. 8 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లతో పాటు, 5 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులను దశాబ్దాల క్రితమే నిర్మించారని తెలిపారు. రాజకీయాల కంటే దేశ అభివృద్ధి ముఖ్యమని భారతరత్న వాజపేయి భావించారని మంత్రి స్పష్టం చేశారు. 23 రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తేవడమే కాకుండా.. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం ను దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత కూడా వాజపేయిదే అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మాజీ ప్రధాని వాజపేయి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాజపేయి ఆదర్శాలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకున్న, ప్రధాని నరేంద్ర మోదీ కూడా వందే భారత్ ద్వారా రైల్వేల అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. వాజ్ పేయ్ కాంస్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన జీవితంలో మరపురాని ఘట్టమని మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందేశాన్ని లూథరన్ చర్చి పాస్టర్ సుందర రావు క్రిస్మస్ సందేశం అందించారు ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని శాంతి, కరుణ, ప్రేమ, దయ , నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించటం క్రీస్తు బోధనల సారాంశము అని ఆయన పేర్కొన్నారు దావీదు పట్టణమందు నేడు మీ కొరకు రక్షకుడు పుట్టి యున్నాడు ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు అని శుభవార్తను ప్రకటిస్తూ సువార్త యొక్క మర్మాన్ని వివరించారు ముందుగా వైద్యాధికారులు జాఫ్రీన్, మహమ్మద్ షాద్, సిరి చందనలు కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. వైద్య ఆరోగ్య శాఖలో పబ్లిక్ హెల్త్ నర్స్ గా ఉద్యోగం చేస్తూ ఇటీవల మరణించిన కీర్తిశేషులు కూచిపూడి ప్రభావతి జ్ఞాపకార్థం వారి భర్త అయినటువంటి ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ వితంతువులైన మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు. వైద్య అధికారులు మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యానికి ఆటలు పోటీలు ఎంతో దోహద పడతాయి అన్నారు ఇటువంటి పోటీలో పాల్గొనడం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత



కలుగుతుందన్నారు ఇటువంటి పోటీలు నిర్వహించిన శిఖా శాంసన్ ను వారు అభినందించారు ఈ సందర్భంగా శిఖా శాంసన్ ను సిబ్బంది శాలువాతో, పూలదండతో, బొకేతో, జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లావణ్య, ప్రేమ రాజు, స్వప్న, ప్రహ్లాద్, శివుడు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అందరూ పాల్గొన్నారు

## మల్లవరం అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన జ్యోతుల నవీన్

*ఐదు కుటుంబాలకు 25 కేజీల బియ్యం, 5వేల రూపాయల నగదు అందించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్*



**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** గోకవరం మండలం మల్లవరం గ్రామంలోముమ్మనగంగరాజు, ముమ్మన పెద్దకాపు,యల్లంశెట్టి వీర్రాజు,యల్లంశెట్టి వెంకటరమణ, కర్ణం నూక రత్నం ఐదు కుటుంబ లకు చెందిన రెండు తాటాకుల ఇల్లు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయి ఐదు కుటుంబాలు పూర్తి నిరాశ్రయులు అయ్యారు.అగ్ని ప్రమాదంతో మొత్తం 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని జ్యోతుల నవీన్ వద్ద బాధితులు విలపించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ వారిని పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం 5000 తక్షణ సహాయం అందించి ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వ రణం అందించేందుకు కృషి చేస్తానని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, ఎస్వీఎస్ అప్పలరాజు, దాసరి తమ్మన్న దొర, దాసరి సీతారామకృష్ణ,మల్లవరం గ్రామ సర్పంచ్ యిడుదుల లక్ష్మి అర్జునరావు,ఎంపీటీసీ సభ్యులు: మరిసే అరుణ(అప్పారావు),సత్యం రాజా,లంక శ్రీను, సీరందాసు రాజు, గొర్రపల్లి శ్రీను,పల్లెల సురేష్, దండుపాటి శ్రీను, అందే రాజీవ్, ఇంజురుపు జగదీష్ కుమార్, జి .వి నాయుడు, కొమరపు శివ,పల్లెల రమణ, ఈరోతి శ్రీను, పడాల నూకరాజు,సేనాపతి అబ్బులు, దండుపాటి నాగు, పడాల వెంకన్న, మరీసే పాండవ, పల్లెల కళ్యాణం, పడాల నాగేశ్వరావు, పల్లేల మహాలక్ష్మి, కొల్లి వీరబాబు, దాకరపు లోవరాజు, గంట బాబూరావు, అల్లం శ్రీను,కరణం గోవింద్ పాలకవర్గ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ ఓపిక కు మెచ్చుకోవాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే ఇప్పటి వరకు చేపట్టని వినూత్నమైన కార్యక్రమం ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని నిర్విర్యంగా కొనసాగిస్తూ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఆరున్నర, ఏడు గంటల వరకు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో కలిసిపోతూ సమస్యలు తెలుసుకుంటూ వెంటనే పరిష్కారం చూపుతూ ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దీనిలో భాగంగా మంగళవారం

18వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమం పెదకూరపాడు మండలం అబ్బురాజుపాలెంలో నిర్వహించారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమరావతి వి మైనర్ కాలువ చివరి భూములకు సాగునీరు అందడంలేదని స్థానిక రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల అధికారులతో మాట్లాడి చివరి భూములకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, క్రమ పార్టీ అధ్యక్షులు కొండవీటి ప్రసాద్,మండల అధికారులు తాసిల్దార్ ఎన్ . ధనలక్ష్మి, ఎండిఓ సాయిలీల, విద్యుత్ ఏఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బలభద్రపురం కు వెంకన్న దీవెనలు



**బిక్కవోలు క్రైం కౌంటర్ డిసెంబర్ 16**ఒకనాటి బలభద్రపురం కు ఈనాటి బలభద్రపురం కు ఎంతో తేడా వచ్చింది. తెల్లవారితే ఎర్ర రుమాలు గోచి తో కనబడి, నిత్యం కంకర గోతులలో జీవితం గడపి ఎర్ర మట్టి మనుషులు గా ఉ ఒడే గ్రామం, చాగన్నాడు ముఖ ద్వారం అని పిలువబడే ఈ గ్రామం ఈ రోజు ఒక ఆధ్యాత్మిక గ్రామం గా వెలుగొందుతుంది అంటే అది ఆ భగవంతుడి ఆశీస్సులతో మాత్రమే సాధ్యం. గ్రామం లో వెలసిన దేవాలయాలు గ్రామం ను భక్తి మార్గం లో నడిపి గ్రామస్తులకు ముక్తిని ప్రసాదిస్తుంది.మరో వైకుంఠంగా మారిన బలభద్రపురం లో వెంకన్న స్వామి కి జరుగుతున్న బ్రమ్మోత్సవం చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు. ఆలయ కమిటీ వారు చైర్మన్ మల్లిడి గంగా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవం చూసి తరించే భక్తులు అనేక గ్రామాలనుండి వేలాదిగా తరలి రావడం వారందరికి సదుపాయాలు చూడడం,మరో పక్క దేవదేవుని సేవ దేనికి ఏలోటు లేకుండా సాగడం పై ఆలయ చైర్మన్ గంగా రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మాత్రమే కాదు ఈ ఆలయ ప్రాంగణంలో జరిగే ప్రతీ చర్య కూడా ఆ దేవదేవుని సంకల్పం, అయన మహిమ మాత్రమే అని, ప్రతీ పనిలో మా వెంట స్వామి ఉంటూ జరిపిస్తున్న మహా కార్యక్రమం అని తెలిపారు. ఒక పక్క భక్తి మరో పక్క బలభద్రపురం ఖ్యాతి చరిత్ర లో నిలిచిపోయే కార్యక్రమంలు, చిత్తశుద్ధి తో నడిచే ఆలయ కమిటీ లను భక్తులు ప్రశంసిస్తున్నారు

## ఓం శక్తి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందిన ..టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి.



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ డిసెంబర్ 16** సత్యవేడు పట్టణం లోని ఓం శక్తి అమ్మవారిని మధ్యాహ్నం 12:30 గంటలకు దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందానని,సత్యవేడు మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలు తో ఉండే విధంగా చల్లగా చూడాలని ఓం శక్తి అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు కే. శంకర్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఓం శక్తి ఆలయ నిర్వాహకురాలు శోభా రాయల్,సెల్వి ,ప్రదీప్ రాయల్, కృష్ణా రాయల్, భరత్ రాయల్ ఆహ్వానం మేరకు తాను విచ్చేశానంటూ కూరపాటి శంకర్ రెడ్డి చెప్పారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను శంకర్ రెడ్డి చేతుల మీదుగా భక్తులకు అందించారు. ఓం శక్తి ఆలయ నిర్వాహకురాలు శోభా రాయల్, ఓం శక్తి భక్తుల బృందం , భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు. ఈ కార్యక్రమంలో.... మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ వికేఎన్ పరమశివం మాస్టర్ స్కూల్ అధినేత టిడిపి లీడర్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కృష్ణయ్య శివానందం షణ్ముగం ,రాజయ్య రవి ,ఆది,ప్రదీప్ రాయల్ కృష్ణా రాయల్ బాలరాజు కోళ్ల చిన్న ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

## ఎస్సై గోపిని సన్మానించిన గుంజ గంగారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజ గంగారావు బెల్లంకొండ మండలానికి కొత్తగా ఎస్సైగా ఎంపికైన గోపి కి మంగళవారం శాలువాతో సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ శాంతిభద్రతలు నిస్వార్ధంగా నిర్వహించాలని ఎస్సైని కోరారు ఈ కార్యక్రమంలో ఏసు పదం, నితీష్, మణికంఠ, తమ్మిశెట్టి వెంకటగిరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కేకే కి శుభాకాంక్షలు తెలిపిన బయ్యారం నరసింహారావు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** జనసేన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కేకే) ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికై ప్రమాణ స్వీకారం సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ జనసేన సీనియర్ మరియు జిల్లా లీగల్ సెక్రెటరీ నాయకులు బయ్యారం శ్రీనివాసరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతోపాటు పెద్దకూరపాడు మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొత్తంశెట్టి శివ నాగంజినేయులు కేకే కి శుభాకాంక్షలు తెలిపారు

## రాష్ట్ర స్థాయి జూనియర్ అండర్ 18 ఖో ఖో పోటీలకు ఒప్పిచర్ల హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**క్రైం కౌంటర్ కారంపూడి** ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం స్థానిక నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జూనియర్ అండర్ 18 బాల బాలికల ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో జట్ల ఎంపికలు జరిగాయి.ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులు 9వ తరగతి చదువుచున్న మిద్దెపోగు రవి కిరణ్, 8వ తరగతి చదువుచున్న వీరదాసు మనోహర్ బాలుర జట్టుకు, 9వ తరగతి చదువుచున్న పాశం శివమణి, 8వ తరగతి చదువుచున్న పొన్నపుల కళ్యాణి, శెట్టి గురవమ్మ లు బాలికల జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలీయం శౌరిబాబు తెలిపారు. జిల్లా కు ఎంపికైన క్రీడాకారులు బాలురు ఈపూరు మండలం బొగ్గరం లోను బాలికలు నకరికల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఖో ఖో శిక్షణా శిభిరం లో పాల్గొని అనంతరం ఈనెల 19 నుండి 21 వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జె. పంగులూరు లో జరిగే అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య తెలిపారు.రాష్ట్ర స్థాయి కి ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం పాఠశాల లో జరిగిన అభినందన సభ లో ఉపాధ్యాయులు వాల్యా నాయక్, నిర్మల, హనుమతురావు, సీతమహాలక్ష్మి, అబ్దుల్ రఫి, కిరణ్ కుమారి, బలరామ కృష్ణ, యశోద దేవి, నాసర్ భీ,రెడ్ అంకయ్య,అపర్ణ,పెద్దబ్బాయి, అనుపమ, సంధ్యా రాణి లు మరియు గ్రామస్తులు విద్యార్తిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



రేపల్లె పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం, మంత్రి అనగానే సత్యప్రసాద్ 41 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ. 86 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ. 10 కోట్లు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రోగులకు సహాయ నిధి కూడా సక్రమంగా అందలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంతాన్ని సాయికుమార్, గూడపాటి శ్రీనివాసరావు, మేక రామకృష్ణ పాల్గొన్నారు.

## అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల : మంగళవారం బాపట్ల చేరుకున్న సందర్భంగా యాత్రలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. అదేవిధంగా బాపట్లలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహావిష్కరణలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ , కొలుసు పార్థసారథి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ, వేమూరు శాసనసభ్యుడూ నక్క ఆనంద్ బాబు మరియు కూటమి నాయకులతో కలిసి పాల్గొని ఘన నివాళులు అర్పించాను. దేశ పురోభివృద్ధిలో అటల్ బిహారీ వాజ్ పేయి అందించిన సేవలను కొనియడడంతో పాటు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక పాలనతో దేశం ఏ విధంగా అన్ని రంగాల్లో ముందడుగు వేస్తుందో కార్యక్రమంలో పాల్గొన్న వారికి గుర్తు చేశారు.

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి గార్లపాటి దాసు



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి . దాసరి అజయ్ అతని తల్లి దాసరి వరదానం పై దాడి చేసి అసభ్యకరంగా మాట్లాడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బుల్ చైర్మన్ సేవరత్న గార్లపాటి దాసు డిమాండ్ చేశారు మరియు ఎస్సీ నాయకులు పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు. ఊటుకూరి క్రీస్తు రాజు. జవ్వాది బాబు లు డిమాండ్ చేసినారు. మంగళవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం క్రోసూరులో చిలకా భాస్కరరావు గృహములో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కృష్ణాజిల్లా పామర్రు మండలం శ్యామలాపురం గ్రామములో మొన్న ఉదయం దాసరి అజయ్ అతని తల్లి దాసరి వరదానం పై దాడి చేసి అసభ్యకరంగా తిట్టిన రావూరి సురేష్ మరియు రావురి సారథి పైన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దళితులపై దాడులు. అత్యాచారాలు. హత్యలు. మరియు దళితుల భూములు కబ్జాలు జరుగుతూనే ఉన్నవి. వెంటనే ప్రభుత్వ అధికారులు దళితులపై దాడులు చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినముగా శిక్షించాలి. బాధితులకు రక్షణ కల్పించి ధైర్యం ఇవ్వాలి. లేకుంటే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కి మరియు రాష్ట్ర ఎస్సీ కమిషన్ వారికి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ వారికి ఫిర్యాదు చేసి నిందితులకు శిక్షలు పడే వరకు రాష్ట్రవ్యాప్తంగా న్యాయపోరాటం చేస్తామని గార్లపాటి దాసు తెలిపినారు.

**క్రైం కౌంటర్ ప్రతినిధి::కె రాఘవ** తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా పనబాక లక్ష్మి గారి నియామకం పట్ల వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ సభ్యులు మరియు తిరుపతి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్. నాగరాజు హర్షం వ్యక్తం
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనబాక లక్ష్మి గతంలో మూడు పర్యాయాలు నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికై, కేంద్ర ఆరోగ్య %డ% కుటుంబ సంక్షేమ శాఖ,
పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ,వస్త్ర పరిశ్రమ (టెక్స్టైల్) శాఖలలో కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అపార పరిపాలనా, రాజకీయ అనుభవం కలిగిన నాయకురాలని తెలిపారు.
ప్రస్తుతం ఆమె తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సభ్యురాలిగా ఈ ఏడాది అక్టోబర్ నెలలో ప్రభుత్వం ద్వారా నియమితులయ్యారని గుర్తు చేశారు.
ఇలాంటి విస్తృత అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం కలిగిన నాయకురాలిని తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా నియమించడం ద్వారా జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని, ప్రజల్లోనూ కార్యకర్తల్లోనూ నూతన ఉత్సాహం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.
ప్రత్యేకించి కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ప్రతి మండలం, గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేసే దిశగా ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



ఆమె సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుతుందని డాక్టర్ ఎస్. నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పద్మావతి పురంలో అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ డిసెంబర్ 16,2025**చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి పద్మావతి పురం మరియు శ్రీనివాస పురంలో తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో శ్మశాన వాటిక అభివృద్ధి,సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మాణం చేపడుతున్నారు.
ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి
భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తినాని
శ్మశాన వాటిక అభివృద్ధి,రోడ్డు,మురుగునీటి కాల్వల పనులకు భూమి పూజ చేసి,పనులను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే పులివర్తినాని .
ఈ కార్యక్రమంలో తుడా అధికారులు,పంచాయతి అధికారులు,సర్పంచులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పంచాయతి అధ్యక్షులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ** శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అంత్యంత ప్రతి ప్రాధాయమైన ధనుర్మాసం ఆరంభమైన సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం డాలర్స్ దివాకర్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆలయం వెలుపల మీడియా తో మాట్లాడుతూ "దేవాలయాలలో అత్యంత ప్రధానమైన ఆలయ ధ్వజస్తంభాలకు ఉపయోగించే వృక్షాలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు 100 ఎకరాలలో సాగు చేసి దేశ వ్యాప్తంగా పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో తిరుపతి నగరంలో మాస్టర్ రోడ్లను అభివృద్ధి చేయడం.తిరుమల తిరుపతి దేవస్థానం డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి దర్శనం కల్పించాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# సత్యవేడు ఆశాజ్యోతి శంకరన్న ఆధ్వర్యంలో భారీ చేరికలు

-వైసిపీ ని వీడిన స్థానిక నేతలకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శంకరన్న
-తెదేపా కూటమి పాలనలో మరింత అభివృద్ధి చేసి చూపుతాం-సత్యవేడు శంకరన్న



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ**తెలుగుదేశం పార్టీ కూటమి పాలనలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందని తెదేపా సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పిచ్చాటూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి సత్యవేడు శంకరన్న అధ్యక్షత వహించారు.తెదేపా కూటమి పాలనలోజరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాల అమలు ను చూసిపలువురు వైసిపి నేతలు, కార్యకర్తలు సత్యవేడు శంకరన్న ఆధ్వర్యంలో సుమారు వందమందికి పైగా తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. సత్యవేడు నియోజకవర్గ ఆశాజ్యోతి, అన్నా అంటే చాలు నేనున్నా నంటూ కార్యకర్తలకు ,పార్టీ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ విలువైన సేవలను అందిస్తున్న ఆత్మీయ నేత శంకరన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.
పార్టీలోకి వచ్చిన వారికి తెదేపా కండువాలు కప్పి, శంకరన్న స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా సత్యవేడు ఆశాజ్యోతి శంకరన్న మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నామని, ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు.కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్ష్యుడు సతీష్ నాయుడు, సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు, పిఎసిఎస్ జయచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు మండల కేంద్రంలో ఎన్ వి వి వి ప్రసాద్ జన్మదిన వేడుకలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** బుజ్జి జన్మదిన వేడుకలు పెదకూరపాడు గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుడి రాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రాంగోపాల్రావు గళ్ళ బాబురావు మద్దినేని వెంకట సత్యనారాయణ షేక్ ముంతాజ్ షేక్ అజిముల్లా షేక్ దిలీప్ మస్తాన్ షరీఫ్ మలాటు రఫీ చుండు సామ్రాజ్యం నాదెండ్ల రూపకల్పన నాదెండ్ల శ్రీను ఉన్నవ నాని నాదెండ్ల శివ కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

# గోకవరం మండల పరిధిలో భారీగా గంజాయి పట్టివేత

**22 బస్తాలలో 405 కేజీల గంజాయి స్వాధీనం , వాహనం సీజ్**





**గోకవరం డిసెంబర్ 17. క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిధిలో పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై పవన్ కుమార్ కు పిడతమామిడి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వీరబత్తుల రమణ కామరాజుపేట గ్రామం శివారులో రోడ్డు పక్కన అనుమానస్పదంగా వ్యాను వదిలేసి, వాహనంలో నుండి ఇద్దరు వ్యక్తులు పారిపోయారని, సమాచారం ఇవ్వగా వెంటనే గోకవరం సబ్ ఇన్స్పెక్టర్ అక్కడకి వెళ్ళి సదరు (%ా= 10ణ% 4050) అను నెంబర్ గల మహీంద్ర మాక్సీ పికప్ వ్యాన్ ను తనిఖీ చేయగా మొత్తం 22 బస్తాలు లలో 405.7 కేజీలు గంజాయి దొరికింది.దర్యాప్తు నిమిత్తం వాటిని స్వాధీనం చేసుకొనీ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ సీఐ మాట్లాడుతూ: "గోకవరం మండలంలో ఎలాంటి మాదక ద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణా కఠినంగా నిషేధించబడి ఉంది. ఇలాంటి చర్యలకు పాల్పడే ఎవరినైనా కఠినంగా శిక్షించబడతారు. ప్రజలు, ముఖ్యంగా యువత, మాదక ద్రవ్యాల వలన వారి భవిష్యత్తు నాశనం కావడం చూస్తున్నామని అందుకే యువత వీటికి దూరంగా ఉండాలని, తమ కెరీర్‌పై దృష్టి పెట్టాలని కోరారు.ఎవరికైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే, వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు " గోకవరం పోలీసులు ప్రజల సహకారంతో మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com